



తెలుగు దినపత్రిక

# వార్త నిర్భయం

సామాన్యుని చేతిలో సామాజిక అస్త్రం!

www.vaarhtanirbhayam.com

ఎడిటర్ కాడేపాగు అశోక్

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ





తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 101 చీఫ్ ఎడిటర్: కాడేపాగు అశోక్ పేజిలు : 04, వెల రూ. 4రూ/ ఆదివారం- 08 - మార్చి - 2026

Published From Kurnool : Circulated at 'Kurnool Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram,


## బెంగాల్ పర్యటనలో ప్రొటోకాల్ వైఫల్యం.. మమత ప్రభుత్వంపై రాష్ట్రపతి అసంతృప్తి



- పశ్చిమ బెంగాల్ పర్యటనలో తనకు ఎదురైన చేదు అనుభవాలపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.
- బెంగాల్ పర్యటనలో ప్రొటోకాల్ వైఫల్యం.. మమత ప్రభుత్వంపై రాష్ట్రపతి అసంతృప్తి

## సరైన పాలసీలు, విజన్‌తో- ఎలక్ట్రిక్ మొబిలిటీలో

# చైనాతో భారత్ పోటీ పడగలదు

- చైనా గురించి కీలక వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ
- ఎలక్ట్రిక్ మొబిలిటీలో చైనాతో భారత్ పోటీ పడగలదన్న కాంగ్రెస్ అగ్రనేత



ఢిల్లి : సరైన విధానాలు, విజన్‌తో భారత్ ఎలక్ట్రిక్ మొబిలిటీలో చైనాతో పోటీ పడగలదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలిపారు. యుద్ధాలు ఎక్కువగా చైనా ఆధిపత్యం చెలాయించే బ్యాటరీ ఆప్టిక్స్, ఎలక్ట్రిక్ మోటార్లు (సాంకేతికత) వైపునకు వేగంగా మారుతున్నాయని అన్నారు. కేరళ తిరువనంతపురంలోని టెక్నో పార్క్‌లో ఐటీ ఉద్యోగులతో జరిగిన సమావేశంలో ఈ మేరకు రాహుల్ వ్యాఖ్యానించారు. అలాగే రష్యా- ఉక్రెయిన్ యుద్ధం, ఇరాన్- యూఎస్, ఇజ్రాయెల్ మధ్య నెలకొన్న వివాదాలను ఈ సందర్భంగా రాహుల్ ప్రస్తావించారు. "మీరు ఉక్రెయిన్‌కు వెళ్లి యుద్ధభూమిలో ఏమి జరుగుతుందో చూస్తే అసలు విషయం తెలుస్తుంది. సర్క్యులర్ మోషన్‌లో డ్రోన్లు విరుచుకుపడుతున్నాయి. ఇరాన్‌లో సైనికులు బ్యాటరీ ఆప్టిక్స్, ఎలక్ట్రిక్ మోటారుపై ఎక్కువగా ఆధారపడుతున్నారు. ఈ సాంకేతికతలపై చైనా ఆధిపత్యం చెలాయిస్తోంది. అయితే సరైన విధానాలు, విజన్‌తో భారత్ ఎలక్ట్రిక్ మొబిలిటీ సర్క్యులర్ మోషన్‌లో చైనాతో పోటీ పడగలదు" అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. మిగతా..2లో

## శ్రీలంకలో ఇరాన్ నౌకపై అమెరికా దాడి

# భారత్‌ది సరైన నిర్ణయమేనన్న జైశంకర్

- ★ ఢిల్లీలోని రైసినా డైలాగ్‌లో పాల్గొన్న కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్
- ★ ఆ విషయంలో భారత్ సరైన నిర్ణయమే తీసుకుందన్న జైశంకర్



ఢిల్లి : ఇటీవల శ్రీలంక తీరంలో ఇరాన్ యుద్ధ నౌక ఐరిస్- దేనా జలాంతర్గామిపై అమెరికా దాడి చేసి దానిని ముంచేసింది. ఈ ఘటనపై కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ తొలిసారి స్పందించారు. ఢిల్లీలోని రైసినా డైలాగ్‌లో జైశంకర్ మాట్లాడుతూ విశాఖపట్నంలో జరిగిన ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్), మిలాన్ 2026కు వచ్చిన పలు ఇరాన్ యుద్ధ నౌకలు అనుకోకుండా యుద్ధ ప్రభావానికి గురయ్యాయని ఆయన అన్నారు. అవి యుద్ధంలో పాల్గొనడానికి రాకపోయినా ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల వల్ల అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయని ఆయన తెలిపారు. ఈ క్రమంలోనే తిరిగి వెళ్తుండగా ఐరిస్ లావన్ అనే మరో నౌకలో సాంకేతిక సమస్య తలెత్తిందని పేర్కొన్నారు.

### మానవతా దృక్పథంతో

అదే సమయంలో ఐరిస్ లావన్ అనే మరో నౌక తిరిగి వెళ్తుండగా మిగతా..2లో

## దంచికొడుతున్న ఎండలు..



- ఎండల తీవ్రత, ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్న పరిస్థితి.
- పలు జిల్లాల్లో 36 నుంచి 40 డిగ్రీల మధ్య గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.

హైదరాబాద్, మార్చి 7: తెలంగాణలో మార్చి మొదటి వారం నుంచే ఎండలు దంచికొడుతున్నాయి. ఎండల తీవ్రత, ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్న పరిస్థితి. ఉదయం11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు బయట తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని భారత వాతావరణ విభాగం అధికారులు కీలక సూచనలు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 34 నుంచి 40 డిగ్రీల వరకు నమోదవుతున్నాయి. పలు జిల్లాల్లో 36 నుంచి 40 డిగ్రీల మధ్య గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. ఈరోజు భద్రాచలం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో 40 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## సోషల్ మీడియా వల్ల మహిళలపై

# వేధింపులు పెరిగాయి

- మహిళల భద్రత కోసం చట్టాలు చేయడమే కాదు అమలు చేయాలన్న ముఖ్యమంత్రి
- ప్రజా ప్రభుత్వంలో అన్ని పథకాలు మహిళల పేరు మీదే అమలు చేస్తున్నామని వెల్లడి
- రాష్ట్ర అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమన్న రేవంత్ రెడ్డి


వివరాలు 2లో..

హైదరాబాద్: సోషల్ మీడియా వల్ల మహిళలపై వేధింపులు పెరిగాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల భద్రత కోసం కేవలం చట్టాలు చేయడం మాత్రమే కాదని వాటిని అమలు చేసి తీరాలని అన్నారు. మహిళల భద్రత కోసం పురుషులు ముందుకు రావాలనే సందేశంతో తెలంగాణ పోలీసు మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి మాట్లాడుతూ,

## కర్ణుడు కాదు

# కుంభకర్ణుడు,మహాక్రూరుడు

- ❖ రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు ఆగ్రహం
- ❖ పేదల గుండెల మీద తన్నే దుర్మార్గుడని ఆగ్రహం
- ❖ రేవంత్ రెడ్డి కర్ణుడే అయితే రైతుబంధు ఎందుకు వేయడం లేదని ప్రశ్న
- ❖ హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చుతున్నారన్న హరీశ్ రావు

హైదరాబాద్: తాను కర్ణుడిలాంటి వాడినన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు కౌంటర్ ఇచ్చారు. చొప్పదండి నియోజకవర్గంలో జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కర్ణుడు కాదని, కుంభ కర్ణుడని ఎద్దేవా చేశారు. తనను తాను కర్ణుడితో పోల్చు కుంటున్న ముఖ్యమంత్రి


2 లో

మహాక్రూరుడు అని మండిపడ్డారు. కర్ణుడు మాటతప్పని వాడని, తన కవచ కుండలాలను కూడా దానం చేసిన త్యాగధనుడని అన్నారు.

## క్రికెట్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్ - టీ20 వరల్డ్ కప్ ఫైనల్ కోసం ప్రత్యేక రైలు



- అహ్మదాబాద్‌లో టీ20 ఫైనల్ మ్యాచ్
- భారత్ యా న్యూజిలాండ్ మ్యాచ్‌ను చూడటానికి ఆసక్తి కనబరుస్తున్న క్రికెట్ అభిమానులు
- ప్రత్యేక రైలు నడపనున్న రైల్వే శాఖ

ఢిల్లి : అహ్మదాబాద్ వేదికగా టీ20 వరల్డ్‌కప్ ఫైనల్‌లో టీమిండియా , న్యూజిలాండ్ తలపడబోతున్నాయి. ఆదివారం జరగనున్న ఈ నిర్ణయాత్మక పోరును చూడటానికి క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఫైనల్ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించడానికి అహ్మదాబాద్ వెళ్లేందుకు సిద్ధమౌతున్నారు క్రికెట్ అభిమానులు. మిగతా..2లో

## లొంగిపోయిన 130 మంది మావోయిస్టులు..



- తెలంగాణ పోలీసులు ముందు 721 మంది మావోయిస్టులు లొంగిపోయారు.
- ప్రస్తుతం తెలంగాణ నుంచి 7 మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

హైదరాబాద్, మార్చి 7: తెలంగాణలో మావోయిస్టుల లొంగుబాటు పరంపర కొనసాగుతోంది. ఇప్పటి వరకు తెలంగాణ పోలీసులు ముందు 721 మంది మావోయిస్టులు లొంగిపోయారు. మిగతా..2లో

## జగన్ మద్య నిషేధం హామీ వెనుక కథ వేరే ఉంది



- పజలను వంచించడానికే ఆ హామీ అన్న లోకేశ్
- ప్రతి నెల రూ. 100 కోట్ల ముడుపులు అందాయని ట్వీట్
- రూ. 3,500 కోట్ల లాండరింగ్ జరిగిందన్న లోకేశ్

అమరావతి : గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంపై ఏపీ మంత్రి నారా లోకేశ్

## అనేక దేశాల అభివృద్ధిలో

# భారతీయుల పాత్ర ఉంది

## ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగం

- భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఢిల్లీలో 'రైసినా డైలాగ్' సదస్సు
- భవిష్యత్తులో అనేక దేశాలకు విద్యుత్ ఇస్తాం:
- ప్రపంచ అత్యుత్తమ కంపెనీల్లో పనిచేసే వారిలోనూ మన వాళ్లే ఎక్కువగా ఉన్నారని సీఎం అన్నారు.



అమరావతి : సంస్కరణల వల్లే మన దేశం అభివృద్ధి చెందుతుందని, ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులు కనిపిస్తారని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఢిల్లీలో భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ- అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'రైసినా డైలాగ్-2026' సదస్సులో ఆయన పాల్గొన్నారు. 'సాంకేతికత-సుపరిపాలన' భవిష్యత్తు అంశాలపై చంద్రబాబు కీలక ఉపన్యాసం చేశారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ అనేక విషయాల్లో కేంద్రంతో కలిసి ముందుకెళ్తున్నట్లు తెలిపారు. మిగతా..2లో

## చంద్రబాబు పాపులేషన్ పాలసీపై షర్మిల సెటైర్

- చంద్రబాబు జనాభా విధానంపై వైఎస్ షర్మిల వ్యంగ్యం
- ఉన్న పిల్లలకే దిక్కులేదు.. ఇప్పుడు ముగ్గురు ఎందుకని ప్రశ్న
- నిరుద్యోగులు ఆటోలు, ట్యాక్సీలు నడుపుకుంటున్నారని ఆవేదన
- రాష్ట్ర అప్పులు 12 లక్షల కోట్లకు చేరాయని మండిపాటు


2 లో

## మొదటి పేజి తరువాయి

## జగన్ మద్య నిషేధం హామీ వెనుక కథ వేరే ఉంది

ఎక్స్ వేదికగా విరుచుకుపడ్డారు. 2019 ఎన్నికల సమయంలో జగన్ ఇచ్చిన 'మద్య నిషేధం' హామీ వెనుక అసలు కథ వేరే ఉందని, ఆ హామీ కేవలం ప్రజలను వంచించడానికేనని లోకేశ్ ఆరోపించారు. ఒక ప్రముఖ ఆంగ్ల పత్రికలో వచ్చిన కథనాన్ని ఆధారంగా చేసుకుని, గత ఐదేళ్లలో జరిగిన అవినీతి చిట్టాను ఆయన బయటపెట్టారు. ఈ మేరకు జాతీయ మీడియాలో వచ్చిన కథనాల క్లిప్పింగ్ లను కూడా లోకేశ్ తన ట్వీట్ లో పంచుకున్నారు. మద్యం వ్యాపారం ద్వారా ప్రతి నెలా సుమారు వంద కోట్ల రూపాయల మేర ముడుపులు అందాయని, మొత్తంగా 3,500 కోట్ల రూపాయల మేర మనీ లాండరింగ్ జరిగిందని లోకేశ్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇప్పటికే 1,048 కోట్ల రూపాయల నగదు లావాదేవీల జాడను వెలికితీసిందని గుర్తుచేశారు. ఒకవైపు ముఖ్యమంత్రి హోదాలో జగన్ మద్య నిషేధం గురించి ప్రసంగాలు చేస్తుంటే, మరోవైపు ఆయన అనుచరులు అక్రమ మద్యం ద్వారా వేల కోట్లు గడించారని మండిపడ్డారు. ఈ క్రమంలో వేలాది పేద కుటుంబాలు ఆర్థికంగా, ఆరోగ్యపరంగా చితికిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ ప్రజలకు ఈ దోపిడీపై సమాధానం చెబుతారా లేక మౌనంగా ఉండిపోతారా అంటూ జగన్‌కు లోకేశ్ సూటి ప్రశ్న సంధించారు.

## చంద్రబాబు పాపులేషన్ పాలసీపై షర్మిల సెటైర్

అమరావతి : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు జనాభా నియంత్రణ ఎత్తివేత, ఎక్కువ మంది పిల్లలను కనడంపై అసెంబ్లీలో చేసిన ప్రకటన పట్ల ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వ్యంగ్యంగా స్పందించారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న యువతకు సరైన ఉపాధి అవకాశాలు లేక ఇబ్బంది పడుతుంటే, ఇప్పుడు ముగ్గురు పిల్లలను కనమని చెప్పడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. "చంద్రబాబు పాపులేషన్ పాలసీ హాస్యాస్పదం. ఉన్న బిడ్డలకే దిక్కులేదు... ఇప్పుడు ముగ్గురు పిల్లలను కనాలా మీరిచ్చే బోడి 25 వేల కోసం మూడో బిడ్డను కనమంటారా ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఆటోలు తోలుకుంటూ, ట్యాక్సీ డ్రైవర్లుగా బ్రతుకుతున్నారు. రాష్ట్రంలో మీరిచ్చిన హామీలు అమలు కాలేదు. మీరు, జగన్ గారు కలిసి రాష్ట్రాన్ని 12 లక్షల కోట్ల అప్పుల కుప్ప చేశారు. సంక్షేమ పథకాలకు నిధులు లేవు. ఉద్యోగుల జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు. ఆరోగ్య శ్రీ పథకానికి 3 వేల కోట్లు, ఫీజు రీయింబర్స్ పథకానికి 6 వేల కోట్లు బకాయిలు పెట్టారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల కాలంలో 15 వేల కోట్ల విద్యుత్ చార్జీల భారం మోపారు. మాఫియాలు చేసుకుంటూ, రాష్ట్రాన్ని దోచుకుంటూ... బిడ్డలను కనమని చెబితే ఎలా చంద్రబాబు గారూ" అంటూ షర్మిల ధ్వజమెత్తారు.

## బెంగాల్ పర్యటనలో ప్రొటోకాల్ వైఫల్యం..
## మమత ప్రభుత్వంపై రాష్ట్రపతి అసంతృప్తి

ఢిల్లీ : పశ్చిమ బెంగాల్ పర్యటనలో తనకు ఎదురైన చేదు అనుభవాలపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బెంగాల్‌లో నిర్వహించాల్సిన అంతర్జాతీయ ఆదివాసీ సదస్సుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడంపై ఆమె మండిపడ్డారు. శనివారం సిలిగురిలో జరిగిన 9వ అంతర్జాతీయ సంతాల్ మహాసభలో పాల్గొన్న సందర్భంగా ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.

### అధికారిక స్వాగతం కరువు..

రాష్ట్రపతి హోదాలో పర్యటనకు వచ్చినప్పుడు నియమావళి (ప్రొటోకాల్) ప్రకారం ముఖ్యమంత్రి లేదా రాష్ట్ర కేబినెట్‌లోని సీనియర్ మంత్రులు స్వాగతం పలకాల్సి ఉంటుంది. అయితే, శనివారం సిలిగురి చేరుకున్న రాష్ట్రపతికి ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నుంచి గానీ, ఇతర మంత్రుల నుంచి గానీ ఎలాంటి అధికారిక స్వాగతం లభించలేదు. కనీసం ఒక్క మంత్రి కూడా అక్కడ హాజరు కాకపోవడం గమనార్హం. అలాగే తాను ముఖ్య అతిథిగా హాజరు కావాల్సిన అంతర్జాతీయ ఆదివాసీ సదస్సుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడంపై రాష్ట్రపతి ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, సభా ప్రాంగణానికి వస్తున్న ప్రజలను అడ్డుకోవడంపై ఆమె ఆశ్చర్యం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ తీరుపై అసంతృప్తి ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై తనకు ఎలాంటి వ్యక్తిగత ద్వేషం లేదని ముర్ము స్పష్టం చేశారు. మమతను తన 'సోదరి'గా అభివర్ణిస్తూ, ఈ విషయంలో తాను ఎటువంటి పంతాలకు పోవడం లేదని పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధమైన అత్యున్నత పదవిలో ఉన్న వ్యక్తి పట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## లొంగిపోయిన 130 మంది మావోయిస్టులు..

మావోయిస్టుల నుంచి పోలీసులు ఇప్పటి వరకు 266 ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం తెలంగాణ నుంచి 7 మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట 130 మంది మావోయిస్టులు లొంగిపోయారు. దేవ్‌జీకి చెందిన పీఎల్‌జీఏ కమిటీ మొత్తం సరెండర్ అయిపోయింది. మావోయిస్టులు తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. 124 తుపాకులు, 5205 తూటాలతో సహా మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసిపోయారు. మావోయిస్టులు సరెండర్ చేసిన ఆయుధాలలో 20, 303 రైఫిళ్లు18, 33 ఇతర తుపాకులు ఉన్నాయి. లొంగిపోయిన వారిలో దేవ్‌జీ, బడే చొక్కారావు గన్‌మెన్లు కూడా ఉన్నారు. ఇక, లొంగిపోయిన వారికి తెలంగాణ ప్రభుత్వం నగదు బహుమతి ఇస్తోంది.

### తెలంగాణ ప్రభుత్వ పునరావాస విధానం

తెలంగాణ ప్రభుత్వం జనజీవన స్రవంతిలో కలిసిపోయిన డివిజనల్ కమిటీ సభ్యులకు ఐదు లక్షల రూపాయలు, ఏరియా కమిటీ సభ్యుల కు నాలుగు లక్షల రూపాయలు, పార్టీ సభ్యుల కు లక్ష రూపాయలు నగదు బహుమతి ప్రకటించింది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల ప్రకారం ఆయుధాలతో సహా జనజీవన స్రవంతిలో కలుస్తున్న క్యాడర్లకు అదనంగా ప్రోత్సాహకాలు అందనున్నాయి.

## సోషల్ మీడియా వల్ల మహిళలపై
## వేధింపులు పెరిగాయి: సీఎం రేవంత్ రెడ్డి

గతంలో మహిళలపై వేధింపులు పట్టణాలకే పరిమితమయ్యేవని ఇప్పుడు వాటి పరిధి పెరిగిందని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో అన్ని పథకాలు మహిళల పేరు మీదే అమలు చేస్తున్నామని వెల్లడించారు. మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీలో వెయ్యి బస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతోందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, అందుకే వారి ప్రతిభను గుర్తించి తమ ప్రభుత్వం మహిళలకు తగిన ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా మార్చడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. హైటెక్ సిటీ వంటి ఖరీదైన ప్రాంతం పక్కన మహిళా ఉత్పత్తుల విక్రయం కోసం ఇందిరా మహిళా స్టాల్స్‌కు స్థలం కేటాయించినట్లు తెలిపారు. గ్రామీణ మహిళల ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేస్తూ, వారి ఉత్పత్తులను ఈ-కామర్స్ సంస్థ అమెజాన్ ద్వారా విక్రయించేలా ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. తెలంగాణను అగ్రస్థానంలో నిలపడంలో మహిళల కృషి ఎంతో ఉందని అన్నారు. మహిళల భద్రతకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, వారికి అన్ని వేళలా అండగా ఉంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

## కర్ణుడు కాదు కుంభకర్ణుడు,మహాక్రూరుడు

కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల గుండెల మీద తన్నే దుర్మార్గుడని అన్నారు. రేవంత్ రెడ్డి కర్ణుడిలాంటి వాడే అయితే రైతు బంధు ఏది, ఇళ్లు కూలగొట్టి విధ్వంసం సృష్టించడం ఎందుకని నిలదీశారు. కేసీఆర్ వ్యవసాయాన్ని పండుగలా మారిస్తే రేవంత్ రెడ్డి రైతుబంధు ఎగ్గొట్టారని మండిపడ్డారు. 24 గంటల విద్యుత్, ఆరు గ్యారెంటీ హామీల అమలు ఎక్కడ అని ప్రశ్నించారు. కేసీఆర్ అభివృద్ధికి కేరాఫ్ అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం విధ్వంసానికి కేరాఫ్ అని విమర్శించారు. రేవంత్ రెడ్డికి విమర్శలు చేయడంపై ఉన్న దృష్టి రైతుల కష్టాల మీద లేదని అన్నారు. తొమ్మిదిన్నరేళ్ల పాలనలో అభివృద్ధి అంటే ఏమిటో చూపించామని, కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక చేసిందేమీ లేదని విమర్శించారు. హైడ్రా పేరుతో, మూసీ సుందరీకరణ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం పేదల ఇళ్లను కూల్చుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డిని కుంభకర్ణుడితో పోల్చవచ్చని హరీశ్ రావు అన్నారు. ఎందుకంటే ఎన్నికలు రాగానే ఆయన నిద్రలేస్తారని, ఎన్నికలయ్యాక కేసీఆర్, బీఆర్ఎస్ మీద నిందలు వేయడమే రేవంత్ రెడ్డికి తెలుసని అన్నారు. కరోనా సమయంలోనూ కేసీఆర్ ప్రభుత్వం రైతు బంధు వేసిందని గుర్తు చేశారు.

## దంచికొడుతున్న ఎండలు.. మార్చి మొదటి వారంలోనే



ఆదిలాబాద్, ఖమ్మంలో 38 డిగ్రీలు.. రామగుండెం, నిజామాబాద్, హైదరాబాద్, దుండిగల్, హకీంపేట్ ప్రాంతాల్లో 37 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు రికార్డు అయ్యాయి. శనివారం(మార్చి 7) నుంచి సోమవారం(మార్చి 9) వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు ఐఎండీ అధికారులు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ఎండల తీవ్రత ఎక్కువగా ఉండనుందని అధికారులు అంచనా వేస్తున్నారు. సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలు అధికంగా గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. హైదరాబాద్‌లోనూ గత రెండు రోజుల్లో 2 డిగ్రీలు పెరిగాయని అధికారులు తెలిపారు. పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 5 డిగ్రీలు పైబడితే వడగాలుల అలర్ట్ జారీ చేస్తామని ఐఎండీ అధికారులు వెల్లడించారు.

## 15ఏళ్ల యువతిపై లైంగిక వేధింపులు ఎప్ స్టీన్ ఫైల్స్ లో ట్రంప్‌పై ఆరోపణలు!

### మొదటి పేజి తరువాయి




భవిష్యత్తులో గ్లోబల్ కమ్యూనిటీకి సేవ చేసే సామర్థ్యం భారత్‌కే ఉందని సీఎం అన్నారు. భవిష్యత్తులో అనేక దేశాలకు విద్యుత్ ఇస్తాం: ఐటీలో భారతీయుల పరిజ్ఞానం అందరికీ తెలిసిందేనని ఆయన వ్యాఖ్యానించారు. అనేక దేశాల అభివృద్ధిలో భారతీయుల పాత్ర ఉందన్నారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి దిశగా భారత్ దూసుకెళ్తోందన్న సీఎం చంద్రబాబు, మన దేశం భవిష్యత్తులో అనేక దేశాలకు విద్యుత్ ఇస్తుందన్నారు. డిప్లొమసీ, ఫ్లెక్సిబిలిటీ విషయాల్లో భారతీయులకు మంచి పేరుందని తెలిపారు. అమరావతిలో క్రియేటివ్ సిటీ: విదేశాలకు వెళ్లే విద్యార్థుల్లో ఎక్కువ శాతం ఏపీ వాళ్లే ఉన్నారని, ప్రపంచ అత్యుత్తమ కంపెనీల్లో పనిచేసే వారిలోనూ మన వాళ్లే ఎక్కువగా ఉన్నారని సీఎం అన్నారు. విభిన్నంగా ఆలోచించే వారి కోసం అమరావతిలో క్రియేటివ్ సిటీ నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏపీలో డ్రోన్ సిటీ, ఏరో స్పేస్, ఎలక్ట్రానిక్స్ సిటీ నిర్మిస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఆరోగ్యరంగంలో పెనుమార్పులు వస్తాయని సీఎం చంద్రబాబు తెలిపారు. త్వరలో డ్రోన్ అంబులెన్స్‌లు కూడా వస్తున్నాయని వివరించారు. '3 దశాబ్దాల క్రితమే ఐటీ విస్తరణ గురించి చెప్పాను. 1995లో సీఎం అయ్యాక ఐటీ రంగానికి ప్రాధాన్యత ఇచ్చాను. హైటెక్ సిటీని, సైబరాబాద్‌ను అభివృద్ధి చేశా. ఇప్పుడు నేడు అమరావతిలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. పెట్టుబడులతో వచ్చేవారికి జాప్యం లేకుండా అనుమతి ఇస్తున్నాం.' – చంద్రబాబు, ముఖ్యమంత్రి పాపులేషన్ మేనేజ్‌మెంట్ చాలా కీలకం: ప్రస్తుతం అనేక దేశాల్లో వృద్ధుల సంఖ్య పెరుగుతుందని దీనికోసం, పాపులేషన్ మేనేజ్‌మెంట్ చాలా కీలకమని సూచించారు. దక్షిణాదిలో సంతానోత్పత్తి రేటు 1.5 శాతమే ఉందని, 30 ఏళ్ల క్రితం కుటుంబ నియంత్రణ పాటించాలని చెప్పిన వాళ్లే ఇప్పుడు ఇద్దరు, అంతకంటే ఎక్కువమంది పిల్లలు ఉండాలని చెబుతున్నామని వివరించారు. ఇద్దరి కంటే ఎక్కువమంది ఉన్నవారికి అనేక ప్రయోజనాలు కల్పిస్తామని సీఎం పునరుద్ఘాటించారు.

## శ్రీలంకలో ఇరాన్ నౌకపై అమెరికా దాడి
# భారత్‌ది సరైన నిర్ణయమేనన్న జైశంకర్

### మొదటి పేజి తరువాయి



అందులో సాంకేతిక సమస్య తలెత్తిందన్నారు. దీంతో కొచ్చిలో ఆ నౌకను అత్యవసరంగా నిలపడానికి ఇరాన్ విజ్ఞప్తి చేసిందని తెలిపారు. ఆ విషయంలో చట్టపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ మానవతా దృక్పథంతో భారత్ ఈ నెల 1న అనుమతి మంజూరు చేసిందన్నారు. దీంతో ఈ నెల 4న నౌకను ఇరాన్ కొచ్చిలో నిలిపిందని చెప్పారు. అందులోని 183 మంది సిబ్బందికి కొచ్చిలోనే ఆశ్రయమిచ్చినట్లు తెలిపారు. ఈ విషయంలో భారత్ సరైన నిర్ణయమే తీసుకుందని జై శంకర్ తెలిపారు.

### ఇండియన్ నేవీ సైతం సహాయక చర్యల్లో

హిందూ మహా సముద్రంలో దాడికి గురైన ఐరిస్ దేనా ఇరాన్ యుద్ధ నౌక నుంచి తొలుత శ్రీలంక నేవీకి ప్రమాద హెచ్చరిక వచ్చిందని తెలిపారు. తరువాత ఇండియన్ నేవీ సైతం సహాయక చర్యల్లో పాల్గొందని తెలిపారు. శ్రీలంక జలాల్లో ఇరాన్ యుద్ధ నౌక ఐరిస్ దేనా నౌకను అమెరికా ముంచేసిన ఘటనలో 150 మంది గల్లంతయ్యారన్నారు. ఆ సమయంలో తొలుత లాంగ్-రేంజ్ మెరైన్ పెట్రోలింగ్ విమానాన్ని మన నావి పంపిందని తెలిపారు. తరువాత ఎయిర్-డ్రాపబుల్ లైఫ్ రాఫ్ట్‌లతో కూడిన రెండో విమానాన్ని కూడా మన నావి సిద్ధం చేసిందని వెల్లడించారు. ఐఎన్ఎస్ తరంగిణి నౌక ఆ రోజు సాయంత్రం అక్కడకు చేరుకోగానే తర్వాత కొచ్చి నుంచి ఐఎన్ఎస్ ఇక్షక్ బయలుదేరి వెళ్లిందన్నారు. "శ్రీలంక తీరంలో ఇరాన్ యుద్ధ నౌక ఐరిస్-దేనా జలాంతర్గామిపై అమెరికా దాడి చేసి దానిని ముంచేసింది. దీనిపై సోషల్ మీడియాలో చాలా చర్చ జరుగుతోంది. హిందూ మహ సముద్రం ఒక మంచి పర్యావరణం కలిగిన ప్రదేశం. ప్రపంచంలోని ఇతర ప్రాంతాల కంటే హిందూ మహాసముద్రం చాలా విభిన్నమైన పర్యావరణం కలిగిన ప్రదేశం, ఇది భారతదేశానికి వాణిజ్యం పరంగా కీలకమైనది. భారతదేశం అభివృద్ధి చెందితే దాని వల్ల హిందూ మహాసముద్రంతో కలిసి ఉన్న ఇతర దేశాలు అభివృద్ధి చెందుతాయి. భారత దేశంలో వ్యాపార నౌకలను చాలా మంది నడుపుతారు. వస్తువులను తీసుకెళ్లే నౌకలపై దాడి జరిగిన ప్రతిసారి నష్టం జరుగుతుంది. మన దేశ ప్రజలకు ఏది ఉపయోగపడుతుందో దాని గురించి మనం ఆలోచించాలి. గల్ఫ్ దేశాల్లో 9-10 మిలియన్ల మంది ప్రజలు నివసిస్తున్నారు. ప్రస్తుతం గల్ఫ్ దేశాల్లో మనవారు కొంత మంది చిక్కుకున్నారు. మనకు నౌకలను నడిపే వ్యాపారులు ముఖ్యమే కానీ వారి కంటే ప్రజల ప్రయోజనాలనే మన ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుంది"

## సరైన పాలసీలు, విజన్‌తో- ఎలక్ట్రిక్ మొబిలిటీలో చైనాతో భారత్ పోటీ పడగలదు

### మొదటి పేజి తరువాయి



### చైనా దూసుకుపోతోంది!

చైనా ప్రపంచంలోనే అద్భుతమైన పారిశ్రామిక వ్యవస్థను నిర్మించిందని, కానీ ఆ పనిని బలవంతంగా, ప్రజాస్వామ్య విరుద్ధంగా చేసిందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అమెరికా, భారత్, ప్రపంచంలోని చాలా దేశాలు వినియోగ రంగంలో దూసుకెళ్తున్నాయని అన్నారు. చైనా పారిశ్రామిక ఉత్పత్తి వైపు దృష్టి సారించిందని తెలిపారు. నిజమైన ఉద్యోగాలు పారిశ్రామిక ఉత్పత్తి రంగంలో ఉన్నాయని అభిప్రాయపడ్డారు. "చైనా ప్రపంచంలోనే అద్భుతమైన పారిశ్రామిక వ్యవస్థను నిర్మించింది. వారు బలవంతంగా ఆ వ్యవస్థను నిర్మించారు. ప్రజాస్వామ్యబద్ధంగా లేరు. భారత్ తన ప్రజాస్వామ్య విలువలను కొనసాగిస్తూ పారిశ్రామిక ఉత్పత్తి వ్యవస్థను నిర్మించగలిగితే అది దేశ ప్రజలకు, ప్రపంచానికి ఒక గొప్ప సేవ అవుతుంది. సైనిక శక్తి ఎక్కువగా విద్యుత్ మోటార్లు, బ్యాటరీలపై ఆధారపడుతోంది. ఈ సాంకేతికతలో భారత్, అమెరికా, యూరప్ కాకుండా చైనా ఆధిపత్యం కొనసాగిస్తోంది. ఇది ఆందోళన కలిగించే అంశం. చైనా ప్రస్తుతం పారిశ్రామిక వ్యవస్థలో స్వేచ్ఛగా ఉంది. కానీ ఆ రంగంలోకి భారత్ ప్రవేశిస్తే వారు ఆందోళన చెందుతారు. దేశంలో చాలా తక్కువ వ్యాపారాలు పారిశ్రామిక ఉత్పత్తిలో నిమగ్నమై ఉన్నాయి. అదానీ, అంబానీ వంటి బడా బిజినెస్‌మ్యాన్‌ల వ్యాపారాలు మన స్థానిక ఉత్పత్తిని దెబ్బతీసే ప్రొడక్ట్స్‌ను విక్రయిస్తాయి. జీఎస్టీని ఉత్పత్తిదారులకు హాని కలిగించే విధంగా రూపొందించారు. "

**- రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత**

### నేను చాలా ఇతర పనులు చేస్తాను!

తాను రాజకీయాల్లో లేకుంటే బహుశా ఏరోస్పేస్ ప్రపంచంలో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ చేసి ఉండేవాడిని రాహుల్ గాంధీ అన్నారు. తాను, తన తండ్రి రాజీవ్ గాంధీ, మామయ్య కూడా పైలట్లమని, అందుకే తనకు ఏరోస్పేస్‌పై కాస్త ఆసక్తి ఉంటుందన్నారు. తనను చాలా మంది రాజకీయ నాయకుడిగా భావిస్తారని, కానీ వాస్తవానికి తాను చాలా ఇతర పనులు చేస్తానని తెలిపారు.

### ట్రేడ్ డీల్ గురించి ఏమన్నారంటే?

అలాగే భారత్- అమెరికా ట్రేడ్ డీల్ గురించి కూడా రాహుల్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇండియా-యూఎస్ వాణిజ్య ఒప్పందం భారతదేశ డేటాను అమెరికాకు అప్పగించిందని ఆరోపించారు. తాను తప్ప మరెవరూ ఈ విషయం గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేదని అన్నారు. భారతదేశ డేటా ప్రపంచంలోనే అత్యంత విలువైనదని చెప్పి ఉంటే వ్యవసాయం, చిన్న, మధ్యతరహా వ్యాపారాలపై ఎటువంటి పన్నులు ఉండేవి కాదని అభిప్రాయపడ్డారు.

### 'రాజకీయ ప్రచారం కోసమే ఆ సినిమా'

రాహుల్ గాంధీ ఇడుక్కిలోని మరియన్ కళాశాల విద్యార్థులతో సంభాషించారు. ఈ సందర్భంగా 'ది కేరళ స్టోరీ 2' సినిమా గురించి ప్రస్తావించారు. రాజకీయ ప్రచారం కోసం సినిమా, మీడియాను ఉపయోగించడంపై మండిపడ్డారు. సమాజంలో విద్వేషాలు పెంచడానికి, కొన్ని వర్గాలను లక్ష్యంగా చేసుకోవడానికి కొందరు వ్యక్తులు సినిమాలను, మీడియాను ఆయుధంలా వాడుకుంటున్నారని ఆరోపించారు. సినిమా, మీడియా ప్రజలను ఏకతాటిపైకి తీసుకురావాలని కోరారు.

## క్రికెట్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్ - టీ20 వరల్డ్ కప్ ఫైనల్ కోసం ప్రత్యేక రైలు

### మొదటి పేజి తరువాయి

ఈ నేపథ్యంలో అహ్మదాబాద్ వెళ్లే రైల్వే టికెట్లకు భారీ డిమాండ్? పెరిగిపోయింది. మరోవైపు విమాన ఛార్జీలు కూడా పెరిగిపోయాయి. ఈ క్రమంలో భారత రైల్వే ఓ కీలక ప్రకటన చేసింది. ప్రయాణీకుల కోసం ఢిల్లీ నుంచి సబర్మతికి ప్రత్యేక రైలును నడుపుతున్నట్లు ప్రకటించింది. దీంతో అహ్మదాబాద్ వెళ్లాలనుకునే క్రికెట్ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

### ఈ రైలు ఎప్పుడు బయలుదేరుతుంది!

ఇక రైలు విషయానికొస్తే, 04062 నంబర్ గల రైలు శనివారం రాత్రి 11:45 గంటలకు ఢిల్లీ రైల్వే స్టేషన్ నుంచి బయలుదేరుతుంది. ఢిల్లీ కాంట్, గురుగ్రామ్, జైపూర్ వంటి ప్రధాన స్టేషన్లలో ఆగుతుంది. అలాగే, ఆదివారం మధ్యాహ్నం 2:30 గంటలకు సబర్మతి స్టేషన్‌కు చేరుకుంటుంది. ఈ మేరకు నార్త్ రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ హిమాన్షు శేఖర్ ఉపాధ్యాయ్ పేర్కొన్నారు.







### సెకండ్, థర్డ్‌ఏసీ కోచ్‌లు కూడా!

ఈ రైలులో మొత్తం 19 కోచ్‌లు ఏర్పాటు చేశామని రైల్వే అధికారులు పేర్కొన్నారు. ప్రయాణీకుల సౌలభ్యం కోసం సెకండ్, థర్డ్? ఏసీ కోచ్‌లు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. సాధారణ రైళ్లలో ఎక్కువ టిక్కెట్లకు బుకింగ్ అవుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. మరోవైరు టీ 20 ఫైనల్ మ్యాచ్ కారణంగా, అహ్మదాబాద్‌కు వెళ్లే సాధారణ రైళ్లలో సైతం టిక్కెట్లకు అధిక డిమాండ్ ఉందని అధికారులు తెలిపారు.

### ముందస్తుగా టిక్కెట్ బుక్ చేసుకోవాలని విజ్ఞప్తి

ఈ ప్రత్యేక రైలులో ప్రయాణించేందుకు ముందుగానే టిక్కెట్? బుక్ చేసుకోవాలని రైల్వే అధికారులు ప్రయాణికులకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ప్రయాణ సమయంలో రైల్వే నియమాలను తప్పనిసరి పాటించాలని సూచించారు.

## పొరుగు దేశాలకు ఇరాన్ లొంగిపోయింది: ట్రంప్

దాడుల విషయంలో గల్ఫ్ దేశాలకు ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ క్షమాపణలు చెప్పిన వ్యవహారంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. పశ్చిమాసియాలో ఓటమి పాలైన దేశంగా ఇరాన్‌ను పేర్కొన్నారు. ఆ దేశం దాని పొరుగు దేశాలకు క్షమాపణలు చెప్పి లొంగిపోయిందన్నారు. ఇకపై దాడులు చేయబోమని కూడా హామీ ఇచ్చిందని గుర్తుచేస్తూ.. అమెరికా, ఇజ్రాయెల్ నిరంతర దాడుల వల్లే ఇది సాధ్యమైందన్నారు. పశ్చిమాసియాను ఇరాన్ ఇక బెదిరించలేదని 'ట్రూత్ సోషల్' వేదికగా పోస్టు పెట్టారు. "పశ్చిమాసియాను గుప్పిట్లో పెట్టుకుని, పాలించాలని ఇరాన్ ) చూసింది. కానీ, ఓటమి పాలైంది. ఆ దేశం లొంగిపోవడమో, లేదా కుప్పకూలిపోవడమో జరిగేవరకు.. దశాబ్దాలపాటు పరిస్థితి ఇలాగే కొనసాగుతుంది. ఈ రోజు ఇరాన్‌పై భీకర దాడులు జరగనున్నాయి. ఆ దేశ దుష్ప్రవర్తన కారణంగా.. అక్కడి ప్రాంతాలను సర్వనాశనం చేసే అంశం కూడా పరిశీలనలో ఉంది" అని ట్రంప్ హెచ్చరించారు.



నేడు ఇరాన్‌పై అతిపెద్ద దాడి: అమెరికా మంత్రి సంచలన వ్యాఖ్యలు

ఇజ్రాయెల్, అమెరికా దాడులతో ఇరాన్ ప్రతిదాడులు మొదలుపెట్టిన విషయం తెలిసిందే. అమెరికా స్థావరాలపై దాడుల పేరిట పశ్చిమాసియా దేశాలపై పెద్దఎత్తున క్షిపణులు, డ్రోన్లను ప్రయోగిస్తోంది. ఈ క్రమంలోనే ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ కీలక ప్రకటన చేశారు. గల్ఫ్ దేశాలకు క్షమాపణలు చెప్పారు. ఈ దేశాలపై ఇకపై దాడులు చేయబోమన్నారు. అయితే, అవి తమపై ప్రత్యక్ష దాడికి దిగితే మాత్రం.. స్పందించే హక్కు ఉందని స్పష్టం చేశారు.

## రేవల్లి మండల నూతన తహసిల్దారుగా ఎన్. సరస్వతి



రేవల్లి మార్చి 7 ( వార్త నిర్భయం) :వనపర్తి జిల్లా రేవల్లి మండలం నూతన తహసిల్దార్ గా ఎన్. సరస్వతి బాధ్యతలు చేపట్టారు. వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కలెక్టరేట్ సూపరిండెంట్ గా పనిచేస్తున్న ఆమె రేవల్లికి బదిలీ అయ్యారు. రేవల్లి లో విధులు నిర్వహిస్తున్న కె. లక్ష్మీదేవి కలెక్టరేట్ కి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన తహసిల్దార్ నీ రెవిన్యూ సిబ్బంది ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా అంతటి విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు..



సూర్యాపేట బ్యూరో మార్చి 7 వార్త నిర్భయం

సూర్యాపేట బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రముఖ వ్యాపారవేత్త అంతటి విజయ్ కుమార్ జన్మదిన వేడుకలను సూర్యాపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం వాణిజ్య భవన్ సెంటర్ వద్ద కూలి పనులకు వెళ్లే వారికి అల్పాహారం పంపిణీ చేశారు.అంతటి విజయకుమార్ జ్యూయలరీ షాపులో జన్మదినం సందర్భంగా పలువురు పట్టణ జ్యువెలరీ మర్చంట్స్ హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. అంతటి విజయకుమార్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వ్యాపారులు కేక్ కటింగ్ చేపించి శుభాకాంక్షలు తెలియజేశారు. స్వీట్లు పంపిణీ చేశారు.తన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన జ్యూయలరీ మర్చంట్ అసోసియేషన్ వ్యాపారులకు, ప్రముఖులకు అందరికి అంతటి విజయకుమార్ ధన్యవాదాలు తెలియజేశారు.

## 365 సర్వే లో ఉన్న భూమిని సర్వే చేయించాలని తాసిల్దార్ కు వినతి: కృష్ణమోహన్ రెడ్డి.



చిన్న చింతకుంట మార్చి 7 (వార్త నిర్భయ );

చిన్న చింతకుంట మండల పరిధిలోని నెల్లికుండి గ్రామ సమీపంలో సల్లుటి కృష్ణమోహన్ రెడ్డి తండ్రి చిన్న బాల్ రెడ్డి కి సంబంధించిన భూమి 365 సర్వేనెంబర్ లో 50 గుంటల భూమిని ప్రభుత్వానికి ఇచ్చాం. నేటి వరకు ప్రభుత్వం పేదలకు పంచలేదు. అట్టి భూమిని తాసిల్దార్ ఎల్లప్ప కు శనివారం సర్వేర్ తో సర్వే చేయిస్తే ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి సమక్షంలో ఇళ్ల స్థలాలు లేని పేదలకు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ తాజా సర్పంచ్ వెంకటేష్, రామేశ్వర్ రెడ్డి తో పాటు తదితరులున్నారు.

## సాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి.

## నీటిపారుదల శాఖ అధికారులతో ఎమ్మెల్యే ప్రత్యేక సమీక్ష.




వనపర్తి ప్రతినిధి మార్చి 7 (వార్త నిర్భయం)

వనపర్తి నియోజకవర్గ పరిధిలోని సాగునీటి ప్రాజెక్టులు, కెనాల్ లు, పంట కాలువలు, చెక్ డాంల లాంటి అనేక వాటిపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వనపర్తి జిల్లా నీటిపారుదల శాఖ అధికారులకు సూచించారుప్రస్తుతం కొనసాగుతున్న పనుల గురించి అధికారులతో చర్చించారు గట్ల ఖానాపురం రిజర్వాయర్ ఏర్పాటులో తలెత్తే పలు పాఠశాల పై వారు చర్చించారు

### అదేవిధంగా బుద్ధారం స్టేజ్ 2

గణపసముద్రం రిజర్వాయర్ నిర్మాణానికి సంబంధించిన పలు సమస్యలపై వారు చర్చించారు రిజర్వాయర్ ఏర్పాట్లు భూములు కోల్పోయే అన్నదాతలు అందరికీ తగిన నష్టపరిహారం ఇప్పించేలా చర్యలు తీసుకున్నట్లు ఎమ్మెల్యే వివరించారు ఖాన్ చెరువు,ఎం జె9 కెనాల్ బుద్ధారం ఎడమ కాలువ, ప్యాకేజ్ నెంబర్ 27లో నిలిచిపోయిన పనుల పురోగతి గురించి వారు చర్చించారులిబినల్ల చెరువు నుంచి అమ్మ చెరువు వరకు వెళ్లే కాలువల బలోపేతం పై ప్రత్యేక దృష్టి సారించి బాగు చేయాలన్నారు.ఇరిగేషన్ కి సంబంధించి నియోజకవర్గ పరిధిలో చేపట్టిన అన్ని పనులను వెంటనే పూర్తి చేయాలని అందుకు సంబంధించిన ప్రణాళికలు సంసిద్ధం చేయాలని ఆయన అధికారులకు సూచించారు కార్యక్రమంలో సి ఈ నాగేంద్రరావుఎస్ఈచంద్రశేఖర్ఈ ఈ జబేర్ అహ్మద్డి ఈ సివెంకట్ రెడ్డి డి ఈ ఏ ఈ లు పాల్గొన్నారు.

# వరంగల్‌లో రంజాన్ రేషన్ కిట్‌ల పంపిణీ.

**మదరసా నుస్రతుల్ ఇస్లాం ఆధ్వర్యంలో పవిత్ర మాసంలో పేద కుటుంబాలకు సహాయం.**




వరంగల్ మార్చి 7 (వార్త నిర్భయం) వరంగల్ పవిత్ర రంజాన్ మాస ఫలాలను సద్వినియోగం చేసుకునేందుకు మదర్సా నుస్రతుల్ ఇస్లాం ఆధ్వర్యంలో బైతుల్ మల్ జమాత్ అహ్లే హదీత్ జన్ పాక్ షహీద్ ఆదర్శ్ నగర్‌లో పేద, అర్హులైన కుటుంబాలకు రంజాన్ రేషన్ కిట్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ముహమ్మద్ అబ్దుల్ అలీ జుబేర్ (ఇనాం), గులాం సర్వర్ మనాభాయ్ .జమాత్ అహ్లే హదీస్ వరంగల్ జాయింట్ సెక్రటరీ ముహమ్మద్ పర్వేజ్ పాల్గొన్నారు.దీంతో పాటు బైతుల్ మల్ జమాత్ అహ్లే హదీస్ అధ్యక్షుడు ముహమ్మద్ మజీద్ ఫరీద్, కార్యదర్శి అబ్దుల్ ఖహర్, ఇతర సభ్యులు ముహమ్మద్ జహీర్ అహ్మద్, ఫజులుర్ రహ్మాన్, అబ్దుల్ రహీం, సాబెర్, అక్బర్, ఇస్మాయిల్, కలీం, అబ్దుల్ హఫీజ్ మాలిక్ ముతాసిం, మహమ్మద్ ఘోస్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా లబ్ధిదారులకు 100 రేషన్ కిట్‌లను పంపిణీ చేశారు.ఈ అతిథులు మదర్సా నుస్రతుల్ ఇస్లాం చేస్తున్న కృషిని అభినందించారు మరియు రంజాన్ మాసంలో పేదలకు సేవ చేయడం గొప్ప ప్రతిఫలాన్ని ఇస్తుందని అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్ష విరమించేందుకు అర్హులైన పేద కుటుంబాలకు ఈ కిట్‌లను అందించారు.

# పారిశుధ్య కార్మికుల సేవలు అమూల్యం..

**..చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది..**

**మహిళా దినోత్సవం సందర్భంగా 15 మంది మహిళ పారిశుధ్య కార్మికులకు సత్కారం**





సూర్యాపేట బ్యూరో మార్చి 7 వార్త నిర్భయం

“పట్టణ పరిశుభ్రతలో పారిశుధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమని వారి సేవలు సమాజానికి అమూల్యమైనవని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు.“99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక”లో భాగంగా సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం శనివారం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 15 మంది మహిళ పారిశుధ్య కార్మికు లను చైర్‌పర్సన్ సత్కరించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. వారి సేవలను గుర్తిస్తూ మహిళా దినోత్సవం సందర్భంగా వారిని సత్కరించడం ఆనందంగా ఉందన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా పర్యావరణానికి అనుకూలమైన వస్తువులను ఉపయోగించే అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మహిళ పారిశుధ్య కార్మికులకు టిఫిన్ బాక్సులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సిహెచ్. హన్మంతరెడ్డి, వైస్ చైర్‌పర్సన్ షఫీ ఉల్లా, మేనేజర్ బుచ్చిబాబు, ఆర్వో కళ్యాణి, టీపీవో సోమయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్లు సారగాండ్ల శ్రీనివాస్, యాదగిరి, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, టీఎంసీ శ్వేతా, సీఓలు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# మార్చిలోనే మండుతున్న ఎండలు.

**- రాష్ట్రానికి ఎల్లో అలెర్ట్**



హైదరాబాద్ మార్చి 7 (వార్త నిర్భయం)రాష్ట్రంలో వేసవి తన ప్రభావాన్ని ముందుగానే చూపిస్తోంది. మార్చి మొదటి వారంలోనే సూర్యుడు నిప్పులు చెరుగుతున్నాడు. ఉదయం నుంచే మొదలవుతున్న ఎండలు మధ్యాహ్నానికి తీవ్రంగా పెరిగి ప్రజలను హడలెత్తిస్తున్నాయి. పగటి ఉష్ణోగ్రతలతో పాటు రాత్రి వేళల్లో కూడా ఉక్కపోత పెరుగుతోంది.హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకారం రాబోయే మూడు రోజుల్లో రాష్ట్రంలో ఎండ తీవ్రత మరింత పెరగనుంది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు అధికంగా నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని శని, ఆదివారాలకు రాష్ట్రానికి ఎల్లో అలెర్ట్ కూడా జారీ చేశారు. శనివారం రాష్ట్ర వ్యాప్తంగా పగటిపూట 37 డిగ్రీల కంటే పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరులో అత్యధికంగా 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఆదిలాబాద్, జగిత్యాల జిల్లా ధర్మపురిలో 38.9 డిగ్రీల చొప్పున గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.హైదరాబాద్‌లో కూడా ఎండ తీవ్రత పెరుగుతోంది. ఎల్‌బీనగర్‌లో 37.8 డిగ్రీలు, మెహిదీపట్నంలో 37 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నగరంలో సాధారణం కంటే రెండు డిగ్రీలు ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని వాతావరణశాఖ వెల్లడించింది.ఇలాగే ఎండ తీవ్రత కొనసాగితే వారం రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరుకునే అవకాశంఉందనివాతావరణశాఖఅధికారులు హెచ్చరిస్తున్నారు.

# మహిళలను కోటేశ్వరరావు చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

**మహిళ లేనిదే మనుగడ లేదు**

**మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు**

**వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి.**





వనపర్తి ప్రతినిధి మార్చి 7 (వార్త నిర్భయం)

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం వనపర్తి మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా మహిళలు వారి వారి అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు చేపడుతుందన్నారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి తొలి సంతకం రాష్ట్రంలోని ప్రతి మహిళ ఆఫీసులో ఉచితంగా ప్రయాణం చేసేందుకు సంబంధించిన దస్త్రంపై చేశారని ఎమ్మెల్యే గుర్తు చేశారు పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేసి ఆ కమిటీలకు మహిళలనే చైర్ పర్సన్ గా ఉండేలా చేశారని ఎమ్మెల్యే తెలిపారు అదేవిధంగా పాఠశాల విద్యార్థులకు ఏక రూప దుస్తులు కుట్టేందుకు మహిళా సంఘాలకు అప్పగించారని నేడు విద్యార్థులకు దుస్తులు తయారీలో మహిళలు ఎంతో ఆర్థిక స్వావలంబన పొందుతున్నారని పేర్కొన్నారు పాఠశాలలో మధ్యాహ్న భోజనం సైతం మహిళలు ఏర్పాటు చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు అన్నింటికీ మించి ఆర్టీసీ బస్సులో కొనుగోలులో మహిళలను భాగస్వామ్యంలో బస్సులను కొనుగోలు చేసి నెలకు 70000 రూపాయల ఆదాయం వచ్చేలా ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందన్నారు ఎలాంటి తనకా లేకుండా ఒక్కో మహిళలకు 20 లక్షల వడ్డీ లేని రుణాలను మంజూరు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే అని చెప్పారు హైదరాబాదులోని శిల్పారామం వద్ద వేల కోట్ల విలువగల రెండు ఎకరాల స్థలంలో మహిళల ఉత్పత్తులను ఏర్పాటు చేశారని దాంతో స్వయం ఉపాధి ఎంచుకున్న మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు గ్రామ గ్రామాన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళా సమైక్యల ద్వారా ఏర్పాటు చేయించి తద్వారా వచ్చే కమిషన్లతో మహిళల ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన చెప్పారు మహిళల పేరునే ఇందిరమ్మ ఇండ్లు మహిళల పేరుని రేషన్ కార్డులు జారీ చేస్తుందని ఆయన తెలిపారు దాంతోపాటు మహిళలకు 10 లక్షల బీమా సౌకర్యం సైతం కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందని ఇట్టి సౌకర్యాన్ని ప్రతి ఒక్క మహిళా సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు రుణం పొందిన మహిళలు ఎవరైనా మరణిస్తే వారికి సంబంధించిన రుణమాఫీ చేసేందుకు సైతం కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఆయన వివరించారు మహిళల పేరు నే డీజిల్ బంకుల ఏర్పాట్లు చేస్తుందని వనపర్తి నియోజకవర్గంలోని పెబ్బేరు మండల కేంద్రంలో మహిళల పేర్లు మొదటి డీజిల్ బంక్ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారులిబి మహిళా నిర్వహణలో సోలార్ ప్లాంట్ లు ఏర్పాటుచేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన అన్నారు ఈ విధంగా మహిళల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు చేపట్టిందని మహిళలు స్థిరపడితే ఎన్నో కుటుంబాలు బాగుపడతాయని ఆలోచించిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు మహిళలకు పెద్దపీట వేస్తోందని చెప్పారు తల్లిగా భార్యగా చెల్లిగా అక్కగా అనేక రూపాల్లో మహిళా తన శక్తిని నిరూపించుకుంటుందని అలాంటి మహిళ గౌరవించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే అన్నారు అభివృద్ధి అంటే ఇలా ఉంటుందని వనపర్తిలో గత 50, 60 సంవత్సరాల క్రితమే పైసలు ముద్రించే ముద్రణ యంత్రం ఉండేదని సెంట్రల్ లైటింగ్ సిస్టం కూడా ఉండేదని, నిజాం కాలంలోనే వనపర్తి లో ఆర్టీసీ డిపో ఏర్పాటు చేయబడిందని గతంలో ఉన్న కొందరు వనపర్తిని పూర్తిగా తామే అభివృద్ధి చేశారని చెప్పడం హాస్యాస్పదమని ఆయన విమర్శించారు ఈ సందర్భంగా వనపర్తి మున్సిపల్ ఎన్నికల్లో ఎన్నికైన మహిళా కౌన్సిలర్ల అందర్నీ ఆయన శాలువాలతో సత్కరించి గౌరవించారు అనంతరం మున్సిపాలిటీ వర్కర్ల పని చేసే మహిళలను శాలువాలతో సన్మానించి అభినందించారు కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మిడిదొడ్డి మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది మహిళ ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు

# కాప్రా సర్కిల్లో కాంగ్రెస్ నాయకుల కనుసన్నల్లో అక్రమ నిర్మాణాలు.

**- అక్రమ నిర్మాణదారులను కాపాడుతున్న కాప్రా టౌన్ ప్లానింగ్ యంత్రాంగం....**

**- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న కాంగ్రెస్ నాయకులు....**

హైదరాబాద్ బ్యూరో, మార్చి 07 (వార్త నిర్భయం)
మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా సర్కిల్ లో ని ఎల్లారెడ్డి గూడ శాలివాహన ఎంక్లేవ్ నియర్ జనప్రియ రోడ్ షిరిడి నగర్ లో గల సర్వే నంబర్ 658 (గ్రా), 661(గ్రా), 684(గ్రా)ల లో నిబంధనలు పాటించకుండా జి ప్లస్ త్రీ పెంట్ హౌస్ కాంగ్రెస్ నాయకుల కనుసన్న ల్లో అక్రమ నిర్మాణాలు జోరుగా జరుగుతున్నయి. కాంగ్రెస్ నాయకులు ద్వంద వైఖరి ప్రదర్శిస్తూ ఆదాయానికి గండి కొడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు పేదలను బలి చేస్తూ నిబంధనలను పాటించకుండా అక్రమ నిర్మాణదారులను కాపాడే ప్రయత్నం కాప్రా టౌన్ ప్లానింగ్ అధికారులు చేస్తున్నారు. పెద్ద ఎత్తున కమర్షియల్ నిర్మాణం మరియు రేకుల భారీ షటర్ల నిర్మాణం చేస్తున్న ఈ అనుమతులు లేని నిర్మాణాలపై ప్రభుత్వపరమైన చర్యలు తీసుకోకుండా కొంతమంది పేద మధ్యతరగతి ఇండ్లను కాప్రా టౌన్ ప్లానింగ్ అధికారులు సీజ్ చేస్తూ పక్షపాత వైఖరి అవలంబిస్తున్నారు. అని సామాన్య మధ్యతరగతి ప్రజలు విస్మయానికి గురవుతున్నారు. ఇలాంటి నిబంధనలు లేని నిర్మాణాలపై పత్రికలలో వచ్చిన వార్తలను టౌన్ ప్లానింగ్ అధికారులు పెడచెవిన పెడుతున్నారు. అలాంటి కాప్రా టౌన్ ప్లానింగ్ అధికారులు మధ్యతరగతి ప్రజల ఇండ్లను మాత్రం ఎందుకు సీజ్ చేస్తున్నారు. అని కాప్ర ప్రజలు విస్మయానికి గురవుతున్నారు. నిబంధనలు లేని నిర్మాణాలపై ఆ ఏరియా చైర్మన్ లకు సమాచారం ఇచ్చినా వారి పనితీరు పారదర్శకంగా లేకుండా పోయింది. అలాంటి అక్రమ నిర్మాణాలపై పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవడం లేదు. చైర్మన్ లను ఇందుకు సంబంధించి సమాధానం అడిగినప్పుడు.... ఇందులో మా ప్రయత్నం మేము చేసాము ఇకపై పూర్తి అధికారం పై అధికారి చేతిలో ఉన్నాయి. అందువల్లనే ఆలస్యం అవుతుంది. అని చైన్ మేన్లు సమాధానం చెబుతున్నారు. ఇంతకుముందు భారీ ఎత్తున కొన్ని నిబంధనలు లేని నిర్మాణాలని సీజ్ చేశారు. మరి అనుమతులు లేని భారీ కమర్షియల్ మరియు భారీ రేకుల షట్టర్లు నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో కాప్రా మున్సిపల్ ప్రజలు అధికారులపై తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. కాప్రా వంపుగూడ రోడ్డు శనివారం మార్కెట్ రోడ్డులో రెండు ప్లాట్లలో రేకుల షట్టర్ల నిర్మాణం మరియు పెంట్ హౌస్ గ్రౌండ్ నిర్మాణం, కాప్రా ఓల్డ్ విలేజ్



రోడ్లో పాత ఇంటి నీ కమర్షియల్ గా షట్టర్ల నిర్మాణం మరియు పద్మశాలి టౌన్షిప్ లోని గ్రౌండ్ ప్లస్ త్రీ ఫ్లోర్ మరియు చక్రిపురం నాగార్జున నగర్ కాలనీలోని జి ప్లస్ త్రీ ఈ అక్రమ నిర్మాణాలపై ఇకనైనా కాప్రా టౌన్ ప్లానింగ్ అధికారులు పైన పేర్కొన్న నిర్మాణాలపై ఇంతకుముందు కొన్ని సీజ్ చేసిన తరహాలో పై వాటిపై కూడా విచారణ చేపట్టి చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆర్టీవో ఆఫీస్ లో అక్రమ వసూళ్ల దందా..?

**లేక షోరూం వారి దందా?**

**దిక్కున్న చోట చెప్పుకో. నర్మదా హోండా షోరూం దౌర్జన్యం!**

**రిజిస్ట్రేషన్ పేరుతో షాద్‌నగర్ ఆర్టీవో బ్రోకర్ల దందా?**

**ఒక్కో బండికి రూ. 700 వసూలు!**

**రూ 700 ఎవరి వాటా ఎంత అన్నది అర్థం కావట్లేదు**

**ఒక్కో షోరూమ్ కు ఒక్కో ఏజెంట్ ఆ ?**

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 7 (వార్త నిర్భయం)
రంగారెడ్డి జిల్లా షాద్నగర్ కొత్త బండి కొన్న సంతోషం ఆ యువకుడికి ఎంతోసేపు నిలవలేదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం షోరూంలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ అంతా సులభంగా పూర్తి కావాల్సి ఉండగా... 'నర్మదా హోండా' యాజమాన్యం మాత్రం నిబంధనలను గాలికొదిలేసి రౌడీయిజానికి దిగింది. "రూ. 700 లంచం ఇస్తేనే రిజిస్ట్రేషన్.. లేదంటే దిక్కున్న చోట చెప్పుకో" అంటూ కస్టమర్‌ను బెదిరించడం ఇప్పుడు తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.




## అసలేం జరిగిందంటే..

రవితేజ అనే యువకుడు కొద్ది రోజుల క్రితం నర్మదా హోండా షోరూంలో యాక్టివా 125 వాహనాన్ని కొనుగోలు చేశాడు. కొత్త నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ ప్రక్రియను షోరూం వారే పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం రవితేజ షోరూంకి వెళ్లగా, అక్కడి సిబ్బంది వ్యవహరించిన తీరు అతడిని విస్మయానికి గురిచేసింది. మేము మీకు పేపర్లు ఇవ్వడం కుదరదు. షాద్‌నగర్ ఆర్డీవో (ఆర్టీవో) కార్యాలయం నుండి ప్రతి షోరూంకు ఒక ఏజెంట్‌ను (బ్రోకర్‌ను) అధికారికంగా కేటాయించారు. మీ పేపర్లు వారికే ఇస్తాం. పైగా రిజిస్ట్రేషన్ కావాలంటే కచ్చితంగా రూ. 700 లంచం ఇచ్చుకోవాల్సిందే.. లేదంటే సదరు ఆర్టీవో ఆఫీస్‌లో రిజిస్ట్రేషన్ జరగదు" అంటూ నిర్మొహమాటంగా చెప్పేశారు.

**ఇది ఆర్టీవో ఆఫీస్ దందా? లేక షోరూం వారి దందా?**

ఇక్కడే అసలు అనుమానాలు మొదలవుతున్నాయి. ఆర్టీవో కార్యాలయం అధికారికంగా ప్రైవేట్ ఏజెంట్లను ఒక్కో షోరూంకి ఒక్కొక్కరిని ఎలా నియమిస్తుంది? ఇది ఎక్కడి విడ్డూరం? లంచం ఇవ్వకపోతే బండి రిజిస్ట్రేషన్ కాదని షోరూం వాళ్లే పబ్లిక్‌గా చెబుతున్నారంటే.. ఈ ముఠా ఎంత బరితెగించిందో అర్థం చేసుకోవచ్చు. దీనిని ప్రశ్నించిన రవితేజపై నర్మదా హోండా యాజమాన్యం చిందులు తొక్కింది. "నీ డాక్యుమెంట్లు నీకు ఇవ్వం, కొరియర్ చేస్తాం.. ఇక్కడి నుంచి వెళ్ళు, దిక్కున్న చోట చెప్పుకో" అంటూ దురుసుగా ప్రవర్తించారు.నా వ్యక్తిగత పత్రాలకు భద్రత ఏది? - బాధితుడి ఆవేదన అవి నా వ్యక్తిగత డాక్యుమెంట్లు.. నా అనుమతి లేకుండా, ఆర్టీవో ఆఫీస్ నుండి వచ్చారని చెబుతున్న ఏవో ప్రైవేట్ వ్యక్తులకు (ఏజెంట్లకు) వాటిని ఎలా అప్పగిస్తారు? దానికి షోరూం వాళ్ళు ఎలా గ్యారెంటీ తీసుకుంటారు? నా డాక్యుమెంట్లను నా చేతికి ఇవ్వమంటే ఇవ్వకుండా దౌర్జన్యం చేస్తున్నారు" అని బాధితుడు రవితేజ వాపోతున్నాడు. ఒక కస్టమర్ పట్ల హోండా లాంటి బ్రాండ్ పేరు పెట్టుకున్న షోరూం ఇంత బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం శోచనీయం.ఉన్నతాధికారులు స్పందించాలి ఉన్నతాధికారుల ముందున్న ప్రశ్నలు ఇవేనిజంగానే షాద్‌నగర్ ఆర్టీవో అధికారులు షోరూంలకు ప్రైవేట్ ఏజెంట్లను అటాచ్ చేసి కమీషన్లు వసూలు చేస్తున్నారా? ఒక్కో బండి రిజిస్ట్రేషన్‌కు రూ. 700 చొప్పున రోజుకు పెద్ద ఎత్తునే బ్లాక్ మనీ చేతులు మారుతోంది?పౌరుల వ్యక్తిగత డాక్యుమెంట్లను ప్రైవేట్ బ్రోకర్ల చేతిలో పెడుతున్న నర్మదా హోండా షోరూంపై యాక్షన్ ఎప్పుడు?తక్షణమే ఈ వ్యవహారంపై విచారణ జరిపి, అక్రమాలకు పాల్పడుతూ వినియోగదారులను బెదిరిస్తున్న నర్మదా హోండా షోరూం యాజమాన్యంపై, వారికి సహకరిస్తున్న షాద్‌నగర్ ఆర్టీవో సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారుఆర్ టి ఓ అధికారి వివరణ: మాకు ఏజెంట్లు లేరుఈ వ్యవహారంపై షాద్‌నగర్ ఆర్ టి ఓ అధికారి వాసు గారిని వివరణ కోరగా, ఆయన ఈ క్రింది విధంగా స్పందించారు:"మా కార్యాలయానికి ఎలాంటి ప్రైవేట్ ఏజెంట్లు లేరు.""రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఎవరికైనా ఇబ్బందులు ఎదురైతే నేరుగా అధికారులను సంప్రదించండి.""ఎవరికీ అదనంగా డబ్బులు ఇచ్చి మోస పోవద్దు. బాధితులకు కచ్చితంగా న్యాయం జరిగేలా చూస్తాం."

# సబ్ ప్లాన్ నిధుల ఖర్చుపై శ్వేతపత్రం విడుదల చేయాలి.

**మారుపాక అనిల్ కుమార్**

**డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.**

వనపర్తి ప్రతినిధి మార్చి 7 (వార్త నిర్భయం)
రాష్ట్రంలో దళితులు, ఆదివాసుల అభివృద్ధి కోసం కేటాయిస్తున్న ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల వినియోగంపై ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ డిమాండ్ చేశారు.రాష్ట్ర బడ్జెట్‌లో ప్రతి సంవత్సరం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కింద వేల కోట్ల రూపాయలు కేటాయిస్తున్నప్పటికీ, ఆ నిధులు నిజంగా దళితులు అభివృద్ధికే ఖర్చవుతున్నాయా లేదా అన్న విషయ ంపై స్పష్టత లేకపోవడం ఆందోళనకరమని మారు పాక అనిల్ కుమార్ అన్నారు. దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) వనపర్తి జిల్లా రెండవ మహాసభ అజ్జపాడు భాస్కర్ అధ్యక్షతన సీపీఐ జిల్లా కార్యాలయం లో సమావేశం జరిగింది. ఈ సమావేశం కు అతిథిలు గా సీపీఐ జిల్లా కార్యదర్శి విజయ రాములు, డి హెచ్ పి ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి లక్ష్మీపతి హాజరైనారు. డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు సబ్ ప్లాన్ చట్టం ప్రకారం దళితులు, ఆదివాసుల జనాభా శాతానికి అనుగుణంగా నిధులు కేటాయించి, ఆ వర్గాల విద్య, ఉపాధి, ఆరోగ్యం, గృహాలు, భూమి పంపిణీ వంటి రంగాల్లో అభివృద్ధి కోసం ఖర్చు చేయాలి. కానీ అనేక శాఖలు ఈ నిధులను ఇతర పథకాల కింద చూపించడం లేదా ఖర్చు చేయకుండా నిల్వ చేయడం జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని తెలిపారు.దళితులు




ఇంకా విద్య, ఉపాధి, ఆర్థిక రంగాల్లో తీవ్ర వెనుకబాటుతనాన్ని ఎదుర్కొంటున్న నేపథ్యంలో సబ్ ప్లాన్ నిధులు వారికి అత్యంత అవసరమని ఆయన చెప్పారు. అయినప్పటికీ ఈ నిధుల వినియోగంలో ప్రభుత్వం పారదర్శకత పాటించకపోవడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు.అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గత సంవత్సరాల్లో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కింద కేటాయించిన మొత్తం నిధులు, ఖర్చు చేసిన మొత్తం, మిగిలిన నిధులు మరియు అవి ఏ పథకాలపై ఖర్చు అయ్యాయన్న వివరాలతో కూడిన పూర్తి స్థాయి శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని మారుపాక అనిల్ కుమార్ డిమాండ్ చేశారు.అలాగే సబ్ ప్లాన్ నిధులను ఇతర అవసరాలకు మళ్లింపులు చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, దళితులు మరియు ఆదివాసుల అభివృద్ధికి ఈ నిధులు పూర్తిగా వినియోగించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. లేదంటే దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏ.రవీందర్, ఏ.భాస్కర్, మోష, సిపిఐ నియోజ కవర్గ కార్యదర్శి రమేష్ ,శ్యాంసుందర్, భరత్, శాంతమూర్తి, గాంధీ,డంగు కురుమయ్య, శేఖర్, శివకుమార్, వి.రాములు, చిన్న కురుమన్న, సహదేవుడు, చంద్రయ్య, రాంబాబు, ఇజ్రాయిల్, సౌలు,శివ, అశోక్, వెంకటయ్య, శ్రీరామ్, వంశీ, గోపాలకృష్ణ పాల్గొన్నారు.

# మనదేశంలో మహిళలకు ఉన్న గౌరవం ప్రపంచంలో ఎక్కడ ఉండదు.

**డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**

**రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు**





వనపర్తి ప్రతినిధి మార్చి 7 (వార్త నిర్భయం)
వనపర్తి పట్టణం ఎస్ డి ఎంలా కాలేజ్ ప్రిన్సిపల్ భాస్కర్ ఆహ్వాన మేరకు జాతీయ మహిళ దినోత్సవ వేడుకకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర ఉద్యమంలో ఝాన్సీ లక్ష్మీబాయి వీరోచిత పోరాటాన్ని ఆదర్శంగా తీసుతమ లోకొని నేటి మహిళలు వారి హక్కుల కోసం పోరాడాలని అన్నారు. భూ ప్రపంచంలో మాతృదేవోభవ అని మొదటి స్థానం మహిళ కే గౌరవం ఇవ్వడం జరిగిందని అన్నారు. మహిళా లేకపోతే మానవ జన్మనే లేదని అన్నారు.వనపర్తి పట్టణంలో ఉన్న ఐదు కోర్టులలో ముగ్గురు మహిళా జడ్జిలే ఉన్నారని భవిష్యత్తులో మీరు కూడా జడ్జిలుగా ఎదగాలని అన్నారు.లా కాలేజీలో చదువుకుంటున్న మీరు రాజ్యాంగంలో ఉన్న చట్టాలను గౌరవించు కుంటూ మహిళలకు అన్యాయం జరిగిన మీరు న్యాయం చేయాలని కోరారు. పురాణా ల్లో కూడా మహిళలను గౌరవించుకున్నారని మనం కూడా మహిళలను గౌరవించుకోవాలని అన్నారు. లా కోర్స్ పూర్తి చేసి ఉన్నత స్థానాలు స్థిరపడి వనపర్తి పట్టణానికి గుర్తింపు తేవాలని సూచించారు.లా కాలేజ్ మహిళ విద్యార్థులను చిన్నారెడ్డి గారు శాలువాలు కప్పి సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు లా కాలేజ్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు

# చలికాలంలో గుండెపోటు ప్రమాదం ఎందుకు పెరుగుతుంది? అసలు కారణాలు ఇవే!



చలికాలంలో శరీరం ఇప్పటికే వెచ్చగా ఉండటానికి జీవక్రియను పెంచడానికి ప్రయత్నిస్తుంది. మనం మార్నింగ్ వాక్ చేయవలసి వస్తే ఉదయం చలి నుండి మనల్ని మనం రక్షించుకోవాలి. మన తల, చెవులు, చేతులు, కాలి వేళ్లను కప్పుకోవాలి. మీ ఛాతీ.. గుండెపోటు వచ్చిందంటే చాలు ఎంతో జాగ్రత్తగా ఉండాలి. కొన్ని సార్లు ఒక్కసారి వచ్చిన గుండెపోటుతోనే మరణాలు సంభవిస్తుంటాయి. ఒకసారి వచ్చి వెళ్లిందంటే జాగ్రత్తగా ఉండటం మంచిదని సూచిస్తున్నారు వైద్య నిపుణులు. ఈ మధ్య కాలంలో గుండెపోటు వచ్చేవారి సంఖ్య పెరిగిపోతోంది. ఉన్నట్టుండి గుండె పోటు వచ్చి కుప్పకూలిపోతున్నారు. ఆస్పత్రికి తీసుకెళ్లేలోపే ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. గుండెపోటు రాగానే నిమిషాల్లో ఆస్పత్రికి చేరిస్తే గోల్డెన్ అవర్స్‌గా భావిస్తారు. ఇక చలికాలంలో గుండె సమస్యలు పెరుగుతాయి. గుండె సంబంధిత వ్యాధులున్నవారు చలికాలంలో అప్రమత్తంగా ఉండాలంటున్నారు. ఉదయాన్నే చలి మీ గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. ప్రత్యేకించి ఎవరైనా వార్మప్ లేకుండా వ్యాయామం చేస్తే లేదా సరిగ్గా దుస్తులు ధరించకపోతే ఇబ్బందులు పడే ప్రమాదం ఉంది. ఎపినెఫ్రిన్, నోర్‌పైన్‌ఫ్రైన్, కార్టిసాల్ వంటి కొన్ని హార్మోన్ల స్రావం పెరగడం వల్ల చాలా వరకు గుండెపోటులు ఉదయం 4 నుండి 10 గంటల మధ్య వస్తాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఇవి ఆక్సిజన్ డిమాండ్, రక్తపోటు పెరుగుదలను ప్రేరేపిస్తాయి. ఇది కాకుండా ఎండోథెలియల్‌ప్రొజెనిటర్ కణాల స్థాయి తగ్గడం కూడా గుండెపోటు అవకాశాలను పెంచుతుంది.

# శీతాకాలంలో డి-విటమిన్ లెవెల్స్ పెంచే 3 ఫుడ్ సీక్రెట్స్! ఎండతో పనేలేదు




ఆరోగ్యానికి అత్యంత అవసరమైన పోషకాల్లో విటమిన్-డి కీలక పాత్ర పోషిస్తుంది. ఇది కేవలం ఎముకల బలానికే కాకుండా, కాల్షియం, ఫాస్పరస్‌లను శరీరం గ్రహించేలా చేసి, రోగనిరోధక వ్యవస్థను శక్తివంతం చేస్తుంది. విటమిన్-డి మన మానసిక స్థితిని, శక్తి స్థాయిలను కూడా ప్రభావితం చేస్తుంది. అయితే, చలికాలంలో సూర్యరశ్మి తక్కువగా దొరుకుతున్నందున, కేవలం ఎండపైనే ఆధారపడకుండా, విటమిన్-డి స్థాయిలను పెంచుకునేందుకు ఆహార మార్గాలు తప్పనిసరి. విటమిన్-డి లోపం చాలా నెమ్మదిగా మొదలవుతుంది. అందుకే అలసట, బలహీనమైన ఎముకలు వంటి లక్షణాలు త్వరగా కనిపించవు. వృద్ధులు, రాత్రి షిఫ్టుల్లో పనిచేసేవారు, ఎక్కువగా ఇళ్లలోనే గడిపేవారు, నలుపు రంగు చర్మం ఉన్నవారు, పూర్తిగా శాకాహారం తీసుకునేవారు ఈ లోపానికి గురయ్యే ప్రమాదం ఉంది. ఈ లోపం రాకుండా చూసుకోవాలంటే, నిత్యం కొన్ని ఆహార మార్పులు చేసుకోవడం ఉత్తమం.కొవ్వు చేపలు, పుట్టగొడుగులే కీలకంసూర్యరశ్మి సరిగా లేనప్పుడు ఆహారమే ప్రధాన ఆధారం. సాల్మన్, ట్యూనా, మాకరెల్ వంటి కొవ్వు అధికంగా ఉన్న చేపల్లో విటమిన్-డి పుష్కలంగా లభిస్తుంది.